నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
29 మే 2024
పేజీలు 8

పీ-లాకోస్ట్

పంటలకు నష్టం చేసే మిడతల రాకను ముందుగానే పసిగట్టే పీ-లాకోస్ట్ పరికరాన్ని అభివృద్ధి చేసినట్లు హైదరాబాద్‌లోని వ్యవసాయ పరిశోధన సంస్థ ఇక్రిశాట్ సైంటిస్టులు ఏప్రిల్ 11న వెల్లడించింది. సెన్సర్లతో పనిచేసే ఈ పీ-లాకోస్ట్ పరికరం రైతులకు ఎంతగానో సహకరిస్తుంది. ఏఐ ఆధారంగా పని చేసే ఈ పరికరాన్ని ఆఫ్రికా ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా పరిశీలించారు.

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చేసిన నినాదాలు ఏవి?

101. తెలంగాణ ఉద్యమంలో భాగంగా సహాయ నిరాకరణ ఉద్యమం జరిగిన సమయం?
1) 2010, ఫిబ్రవరి 17 నుంచి మార్చి 4 వరకు
2) 2012 ఫిబ్రవరి 17 నుంచి మార్చి 4 వరకు
3) 2011 ఫిబ్రవరి 17 నుంచి మార్చి 4 వరకు
4) 2011, మార్చి 10 నుంచి మార్చి 26 వరకు

102. సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా జరిగిన కింది సంఘటనల్లో సరికానిది గుర్తించండి?
ఎ) జైల్ భరో కార్యక్రమం
బి) పల్లె పల్లె పట్టాలపైకి
సి) మిలియన్ మార్చ్
డి) సంసద్ యాత్ర
1) ఎ, సి, డి 2) బి,సి,డి
3) ఎ, బి 4) సి, డి

103. కింది అంశాలను గమనించండి?
ఎ. 2010 ఫిబ్రవరి 3న తెలంగాణ అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఏర్పరిచింది
బి. 2010 ఫిబ్రవరి 10న శ్రీకృష్ణ కమిటీ తొలిసారిగా రాష్ట్రంలో పర్యటించింది
సి. 2010, డిసెంబర్ 30న శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను కేంద్రానికి సమర్పించింది
డి. 2011, జనవరి 6న కేంద్రం శ్రీకృష్ణ కమిటీ నివేదికను బహిర్గతం చేసింది
పై వాటిలో సరైన అంశాలను ఎన్నుకోండి?
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

104. 2010, జనవరి 5న కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరం ఆధ్వర్యంలో తెలంగాణ పై ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి టీఆర్ఎస్ నుంచి హాజరైనవారు?
ఎ. కేసీఆర్ బీ. కే కేశవరావు
సి. ప్రొ.జయశంకర్ డి. వీ ప్రకాశ్
1) ఎ 2) ఎ, బి
3) ఎ, సి 4) ఎ, బి, డి

105. జస్టిస్ శ్రీకృష్ణ కమిటీలో సభ్యులుగా, సభ్య కార్యదర్శిగా ఉన్నవారు?
ఎ. వీకే దుగ్గల్ బి. రవీందర్ కౌర్
సి. రతన్ సింగ్ డి. రణ్‌బీర్ సింగ్
ఈ. అబూసలే షరీఫ్
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి, ఈ
3) ఎ,బి,సి, ఈ 4) ఎ, బి, డి, ఈ

106. కింది సంఘటనలను క్రమానుగుణంగా అమర్చండి?
ఎ. మానుకోట ఘటన
బి. జైల్ భరో కార్యక్రమం
సి. పల్లె పల్లె పట్టాలపైకి
డి. మిలియన్ మార్చ్
1) ఎ, బి, సి, డి 2) డి, సి, బి, ఎ
3) బి, ఎ, డి, సి 4) సి, డి, ఎ, బి

107. కింది అంశాలను గమనించండి?
ఎ. 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు ట్యాంక్‌బండ్ చుట్టూ 32 మంది తెలుగు జాతికి చెందిన మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేశాడు
బి. ట్యాంక్‌బండ్‌పై గల మొత్తం 32 విగ్రహాల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారివి కేవలం 8 మాత్రమే ఉన్నాయి
సి. రుద్రమదేవి, మహబూబ్ అలీఖాన్, మగ్దూం మొయినుద్దీన్, అబుల్ హసన్ తానీషా, పోతన, సురవరం ప్రతాపరెడ్డి, రామదాసు (కంచర్ల గోపన్న) విగ్రహాలు ఉన్నాయి
డి. రుద్రమదేవి, మీర్ ఉస్మాన్ అలీఖాన్, మగ్దూం మొయినుద్దీన్, అబుల్ హసన్ తానీషా, పోతన, దాశరథి కృష్ణమాచార్య, పోతన విగ్రహాలు ఉన్నాయి
పై వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?
1) ఎ, బి 2) ఎ, బి, డి
3) ఎ, బి, సి 4) బి, సి

108. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
ఎ. మిలియన్ మార్చ్ కార్యక్రమం లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ చౌక్‌ను పోలి ఉంటుంది. ఈ చౌక్‌ను ఉద్యమకారులు చాలా రోజులు దిగ్బంధనం చేశారు
బి. మిలియన్ మార్చ్ 2011, మార్చి 10న ట్యాంక్‌బండ్‌పై జరిగింది
సి. రాజకీయ ఐకాస (జేఏసీ) పిలుపు మేరకు కోదండరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేసీఆర్‌కు సంబంధం లేకుండానే ఈ మిలియన్ మార్చ్ జరిగింది
డి. రాజకీయ ఐకాసతో ఎటువంటి చర్చలు జరపకుండానే కేసీఆర్ ఇచ్చిన పిలుపునకు స్పందించి రాజకీయ ఐకాసలోని అన్ని పార్టీలు, ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు
1) ఎ, బి, డి 2) బి, సి
3) ఎ, బి, సి 4) బి, డి

109. కింది అంశాలను పరిశీలించండి?
ఎ. సంసద్ యాత్ర
బి. సాగరహారం (తెలంగాణ మార్చ్)
సి. సకలజనుల సమ్మె
డి. మిలియన్ మార్చ్
పైన జరిగిన సంఘటనలను కాలానుగుణంగా (ముందుగా-చివరగా) అమర్చండి
1) ఎ, బి, సి, డి 2) సి, డి, బి, ఎ
3) బి, సి, డి, ఎ 4) డి, సి, బి, ఎ

110. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి?
1) సత్యాగ్రహ దీక్షను చేపట్టడానికి తెలంగాణ నుంచి తెలంగాణ రాజకీయ జేఏసీలో భాగమైన రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, న్యాయవాదులు, విద్యార్థులు ఢిల్లీకి వెళ్లారు
2) వీరికి ఢిల్లీ వెళ్లడానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యేక రైలును కేటాయిస్తే ఈ రైలుకు 'తెలంగాణ ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టారు
3) ఈ యాత్రకు 'సంసద్ యాత్ర' చలో ఢిల్లీ అని పిలుపునిచ్చారు
4) 2013, ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఢిల్లీలో పార్లమెంట్ ముందు ఈ దీక్ష రెండు రోజులు జరిగింది

111. కింది అంశాల్లో సరికానిదాన్ని గుర్తించండి?
1) అభినవ వ్యాసుడు- దాశరథి రంగాచార్యులు
2) 'ఊరేగింపు' పుస్తక రచయిత- సామిడి జగన్ రెడ్డి
3) 'కొమురం భీం' పేరుతో నవలను రాసిన కవులు- అల్లం రాజయ్య, శనిగరం వెంకటేశ్వర్లు
4) 'వాగెండిపోయరా' పాట రచయిత- జూలూరి గౌరీశంకర్

112. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
1) తెలంగాణ ప్రజాఫ్రంట్- గద్దర్
2) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్- ఆకుల భూమయ్య
3) నగారా భేరి- బెల్లయ్య నాయక్
4) తుడుం దెబ్బ- నర్సింగరావు

113. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన నినాదాలను గుర్తించండి?
ఎ. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో
బి. తెలంగాణ జైత్రయాత్ర లేదా శవయాత్ర
సి. సామాజిక తెలంగాణ
డి. తెలంగాణ వాలే జాగో, ఆంధ్రవాలే భాగో
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

114. ఓయూ జేఏసీలో కీలకంగా ఉన్న విద్యార్థి సంఘ నేతలు వారి సంస్థలను జతపర్చండి?
ఎ. బాల్కసుమన్ 1. తెలంగాణ విద్యార్థి వేదిక
బి. పిడమర్తి రవి 2. బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఓయూ విద్యార్థి జేఏసీ)
సి. స్టాలిన్ 3. ఏఐఎస్ఎఫ్
డి. జంజర్ల రమేష్ 4. టీఆర్ఎస్‌వీ
1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-2, బి-4, సి-3, డి-1

115. తెలంగాణ రాజకీయ జేఏసీకి చెందిన వివిధ జిల్లాల కన్వీనర్లను జతపర్చండి?
ఎ. శ్రీనివాస్ గౌడ్ 1. మహబూబ్‌నగర్
బి. స్వామిగౌడ్ 2. నిజామాబాద్
సి. మల్లేపల్లి 3. కరీంనగర్
డి. పిట్టల రవీందర్ 4. హైదరాబాద్
1) ఎ-4, బి-1, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-1, సి-3, డి-2
4) ఎ-1, బి-4, సి-2, డి-3

116. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆందోళన కార్యక్రమాలను గుర్తించండి?
ఎ. వంటావార్పు బి. జైల్‌భరో
సి. వరంగల్ జైత్రయాత్ర
డి. సింగరేణి యాత్ర
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

117. తెలంగాణ ఉద్యమ ఆందోళన కార్యక్రమాల్లో సరైనవి గుర్తించండి?
ఎ. 2010, మార్చి 10న 'సాగరహారం' కార్యక్రమం ట్యాంక్‌బండ్ వద్ద జరిగింది
బి. పై ఆందోళన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు ఆంధ్రా ప్రాంతానికి చెందిన 16 విగ్రహాలను ధ్వంసం చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

118. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
1) న్యాయవాదుల జేఏసీ- రామకృష్ణ గౌడ్
2) తెలంగాణ మహిళా జేఏసీ- రత్నమాల
3) ప్రజాసంఘాల జేఏసీ- ప్రొ. ఈ తిరుపతి
4) డాక్టర్స్ జేఏసీ- బూర నర్సయ్య గౌడ్

119. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల నాయకత్వంలో జరిగిన కింది ఉద్యమాలను కాలానుక్రమంలో అమర్చండి?
ఎ. తెలంగాణ విద్యార్థి గర్జన
బి. చలో అసెంబ్లీ
సి. తెలంగాణ విద్యార్థి మహాగర్జన
డి. కాకతీయ విద్యార్థులతో 'విద్యార్థుల పొలికేక'
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, డి, సి
3) సి, బి, ఎ, డి 4) సి, డి, బి, ఎ

120. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి వివిధ పార్టీల వైఖరులకు సంబంధించిన వాటిని జతపర్చండి?
ఎ. ఇచ్చే శక్తి లేదు, ఆపే శక్తి లేదు 1. టీడీపీ
బి. ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే 2. బీజేపీ
సి. ఒక ఓటు, రెండు రాష్ట్రాలు 3. వైసీపీ
డి. రెండు కళ్ల సిద్ధాంతం 4. కాంగ్రెస్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-3, బి-4, సి-2, డి-1

121. 2009, డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చర్చించేందుకు రోశయ్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు, వారి పార్టీలను జతపర్చండి?
ఎ. గుండా మల్లేష్ 1. టీడీపీ
బి. బొత్స సత్యనారాయణ 2. సీపీఐ
సి. మోత్కుపల్లి నర్సింహులు 3. కాంగ్రెస్
డి. జూలకంటి రంగారెడ్డి 4. సీపీఐ
1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-2, బి-3, సి-4, డి-1

122. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?
ఎ. 2009, డిసెంబర్ 7న జరిగిన అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అన్ని పార్టీల మద్దతు తెలిపాయి
బి. 2009, డిసెంబర్ 9న కేంద్ర మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ 'అసెంబ్లీలో తీర్మానం' చేసిన తర్వాత 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పాడు
సి. ఆంధ్రాలో ఉద్యమం కారణంగా చిదంబరం తిరిగి డిసెంబర్ 23న మరొక ప్రకటన చేస్తూ 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతారు' అని పేర్కొన్నాడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) బి, సి 4) ఏదీకాదు

123. తెలంగాణ ఐక్యకార్యాచరణ కమిటీలో చేరిన ఉద్యమకారులకు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
1) మాలమహానాడు- అద్దంకి దయాకర్
2) తెలంగాణ ఎల్లక్షిటీ ఎంప్లాయీస్ జేఏసీ- రఘు
3) సింగరేణి జేఏసీ- మల్లేపల్లి లక్ష్మయ్య
4) తెలంగాణ ఇంజినీర్స్ జేఏసీ- బాలనర్సయ్య/వెంకటేశం

124. టీ జేఏసీ లోని ఉద్యమకారులు, వారి సంఘాలను జతపర్చండి?
ఎ. రమా మెల్కోటే 1. తెలంగాణ విద్యావంతుల వేదిక
బి. బూర నర్సయ్య గౌడ్ 2. సింగరేణి జేఏసీ
సి. ఎండీ మునీర్ 3. డాక్టర్స్ జేఏసీ
డి. మల్లేపల్లి లక్ష్మయ్య 4. ఫోరం ఫర్ హైదరాబాద్
1) ఎ-1, బి-3, సి-4, డి-2
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

125. కింది అంశాలను గమనించండి?
ఎ. 1998/1997 కాకినాడ సభలో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అనే తీర్మానాన్ని బీజేపీ ప్రకటించింది
బి. 2009 ఎన్నికల్లో తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే వంద రోజుల్లోనే తెలంగాణ ఏర్పాటు చేస్తామని బీజేపీ ప్రకటించింది
సి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు యెండల లక్ష్మీనారాయణ, కిషన్ రెడ్డి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశారు
డి. తెలంగాణ పోరుయాత్ర పేరుతో జీ కిషన్ రెడ్డి 2012లో మహబూబ్‌నగర్‌లో ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాడు
పై వాటిలో సరైనవి గుర్తించండి?
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి

126. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కులసంఘాల నేతలు, వారి సంఘాలను జతపర్చండి?
1. బెల్లయ్య నాయక్ ఎ. తుడుందెబ్బ
2. కావలి సత్యరాజ్ బి. డోలుదెబ్బ
3. బెల్లి కృష్ణ సి. నగారా భేరి
డి. దుబ్బగట్ల నర్సింగరావు
డి. వాల్మీకి బోయ సంఘం
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

సమాధానాలు

101-3,	102-1,	103-4,	104-3,
105-4,	106-1,	107-3,	108-2,
109-4,	110-4,	111-4,	112-2,
113-4,	114-3,	115-1,	116-3,
117-4,	118-1,	119-4,	120-4,
121-1,	122-4,	123-3,	124-4,
125-4.	126-4		

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్